Read India
An Imprint of Pratham Books

# మా బాలవాడి

రుక్మిణి బెనర్జి
శీతల్ థాప



Original Story *(Hindi)* Hamaari Balwadi
by Rukmini Banerji
© Pratham Books 2004
Third Telugu Edition: 2010

Illustrations: Sheetal Thapa
Telugu Translation: Aruna Ganesham

ISBN: 81-8263-551-9

Registered Office:
PRATHAM BOOKS
633-634, 4th 'C' Main, 6th 'B' Cross,
OMBR Layout, Banaswadi, Bangalore 560 043
✆ +91 80 25420925


Regional Offices:
New Delhi ✆ +91 11 41042483

Typesetting and Layout by: Trimiti Services

Printed by

Published by PRATHAM BOOKS
www.prathambooks.org

The development of this book was sponsored by
Dubai Creek Round Table, Dubai, U.A.E.




Some rights reserved. This book is CC-BY-3.0 licensed.
Full terms of use and attribution available at:
http://www.prathambooks.org/cc

# మా బాలవాడి

రచన
రుక్మిణి బెనర్జి

చిత్రములు
శీతల్ థాప

అనువాదం
అరుణా గణేషమ్

ఇది మా పాఠశాల. దీన్ని బాలవాడి అంటారు.


बाल वाडी

నేను, తమ్ముడు మన్ను బాలవాడికి వెళ్తాం.
అది మాలాంటి చిన్న పిల్లలకి మాత్రమే చదువు
చెప్పే చిన్న బడి.




మేము బూట్లు, చెప్పులు ద్వారం దగ్గర  డుస్తాము.
అందరూ బూట్లు లేక చెప్పులు ఒక వరసలో పెడతారు.
అలా పెడితే చూడ్డానికి చాలా అందంగా బాగుంటుంది.



మా టిఫిన్ బాక్సులు గోడ వెంబడి పెడతాము.
కొన్ని టిఫిన్ బాక్సులు పెద్దగా మరికొన్ని చిన్నగా ఉంటాయి.
నీళ్ళ బాటిల్స్ ను గోడ ంద మేకులకు వేలాడేస్తాము.
ఆ బాటిల్స్ రకరకాల రంగులలో ఉంటాయి...
ఎరుపు, నీలం, ఆకుపచ్చ, పసుపుపచ్చ...



నాకు లెక్కించటమంటే ఇష్టం.
మన్ను బాక్స్ తో ఆడతాడు.
వాటితో రకరకాల రూపాలు తయారు చేస్తాడు.
పూసలతో ఆడటమంటే మన్ను కి ఇష్టం.
నాకేమో చుక్కల కార్డులంటే ఇష్టం.
ఇలాంటి బొమ్మలుతో ఆడుకుంటే బుద్ధి
కసిస్తుందని మా టీచర్  చెప్పారు.



మేము పుస్తకాలు చదువుతాము.

కొన్ని పుస్తకాల్లో బొమ్మలుంటాయి.

మా టీచర్ అక్షరాలు నేర్చుకోవడంలో సహాయం చేస్తారు.

నేను అన్నిఅక్షరాలను గుర్తు పడతాను కాబట్టి నేను త్వరగా చదవగలనని మా టీచర్ చెప్తారు.


अ
आ

నాకేమో వాక్యాలు కూడి చదవడం వచ్చు.
ఆ  షయం ఆమెకు తెలియదు.
ఇప్పుడు కథలు చెప్పుకోవాల్సిన సమయం.
మా టీచర్ దగ్గర తోలుబొమ్మలున్నాయి.
కథలు చెప్పడానికి టీచర్ తోలుబొమ్మలను వాడతారు.
తోలుబొమ్మలు గమ్మత్తుగా మాట్లాడతాయి.


बाल वाडी

మా నేస్తాలు తోలుబొమ్మలు మాట్లాడుతాయనుకుంటారు.
వాళ్ళకు  ంతగా ఉంటుంది. నాకేమో అవన్నీ తెలుసు.
తోలుబొమ్మలు మాట్లాడలేవు.
మా టీచరే వాళ్ళ కోసమని అలా గమ్మత్తుగా
మాట్లాడతారని నాకు తెలుసు.





ఇప్పుడు ఆడుకునే సమయం.
ఒక పెద్ద గిన్నెలో ఆడుకునే పిండి ఉంటుంది.
మా బడిలో మన్నుకేమో పిండితో రకరకాల
రూపాలు చేయడమంటే ఇష్టం.
నేను మాత్రం పండ్లు, బొమ్మలు వగైరాచేస్తాను.


अ
आ

నాలుగు గంటలకు స్కూలు గంట కొడతారు.
మా అమ్మ మమ్మల్ని ఇంటికి తీసుకుపోవడానికి వస్తుంది.
నేను ముందుగా అమ్మను వాటేసుకుంటాను.
మన్నుకేమో నచ్చదు. ఫిరియాదుచేస్తాడు.
నాకు స్కూలంటే ఇష్టం. సరదాగా ఉంటుంది.
కాని ఇంటికి పోవడమంటే మరీ ఇష్టం.



పిల్లలకి ఎప్పుడూ తమ అనుభవాలను ఇతరులతో పంచుకోవాలనిపిస్తుంది.
'మా బాలవాడి' లో అనుభవాలు ఎంత ఆనందకరంగా ఉంటాయో కనిపిస్తుంది.

## ఈ క్రమణికలో మరికొన్ని పుస్తకాలు

- పుస్తకం కొనుక్కోవాలని
- మార్కెట్ కు వెళ్ళడం
- ఇంటికి వెళ్ళడం
- పెళ్ళికి ప్రయాణం

అనేక భారతీయ భాషలలో ప్రచురితమయి, ఉత్తేజింప చేసే అద్భుతమైన కథలకోసం దర్శించండి www.prathambooks.org

మా పుస్తకాలు ఇంగ్లీషు, హిందీ, తమిళం, తెలుగు, కన్నడ, మరాఠి, గుజరాతి, బెంగాలి, పంజాబి, ఉర్దూ మరియు ఒరియా భాషలలో లభ్యమవుతాయి.



PRATHAM BOOKS

అతి తక్కువ ధరలలో అత్యంత విలువైన బాలల సాహిత్యాన్ని, భారతీయ

ISBN 81-8263-551-9

Age Group: 3-6 years
Ma Balwadi (Telugu)
MRP Rs. 15.00